నేటి నుంచి ప్రజాపాలన

- దరఖాస్తులు స్వీకరించనున్న అధికారులు
- జనవరి 6వరకు కొనసాగనున్న కార్యక్రమం
- ప్రతి గ్రామం, వార్డులో ప్రత్యేక కౌంటర్లు

మహబూబ్‌నగర్‌టౌన్, డిసెంబర్ 27: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వార్డులో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. బుధవారం దరఖాస్తు స్వీకరణ సంబంధించి వివరాలు తెలిపారు. నేటి నుంచి జనవరి 5వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరణ పక్రియ కొనసాగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు 4 వార్డులు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు 4 వార్డులు మొత్తం 8 వార్డులో దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని తెలిపారు. 49 వార్డులో 54.370 ఇండ్లకు సంబంధించి 543 కౌంటర్లు ఏర్పాటు చేశామని, వార్డుకు ప్రత్యేక అధికారి, సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వీకరించాలని మున్సిపల్ అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.

వార్డుల వారీగా దరఖాస్తుల స్వీకరణ తేదీలు ఇలా..

- డిసెంబర్ 28న 11వ వార్డు, 23, 44, 49, 1, 3, 5, 19
- డిసెంబర్ 29న 18, 33, 43, 46, 6, 7, 13, 16
- డిసెంబర్ 30న 21, 24, 25, 29, 4, 35, 40, 47
- జనవరి 2న 14, 15, 42, 45, 2, 8, 12
- జనవరి 3న 10, 22, 37, 41, 30, 32, 34, 36
- జనవరి 4న 20, 28, 38, 39, 48, 17, 26, 27
- జనవరి 5న 31వ వార్డు

సద్వినియోగం చేసుకోవాలి..

మూసాపేట, డిసెంబర్ 27 : ఈనెల 28వ తేదీ నుంచి జనవరి 4వరకు ఆరు గ్యారెంటీల అమలుకు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించేందుకు అధికార యంత్రంగం ఏర్పాట్లు చేశారు. మూసాపేట మండలంలోని తుంకినీపూర్ పంచాయతీ వద్ద ఉదయం 8గంటల నుంచి, అచ్చాయిపల్లి ప్రభుత్వ పాఠశాల వద్ద మధ్యాహ్నం 2గంటల నుంచి తాసీల్దార్ బహ్మంగౌడ్ దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండలంలోని చక్రాపూర్ గ్రామ పంచాయతీ వద్ద ఉదయం 8గంటల నుంచి, స్ఫూర్తితండా ప్రభుత్వ పాఠశాల వద్ద మధ్యాహ్నం 2గంటల నుంచి ఎంపీడీవో స్వరూప ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించనున్నట్లు తెలిపారు.

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 27 : నియోజకవర్గంలోని అడ్డాకుల మండలం చిన్నముగనల్‌చేడ్ గ్రామ పంచాయతీ వద్ద ఉదయం 8గంటల నుంచి, మధ్యాహ్నం 2గంటల నుంచి పెద్దమునగల్‌చేడ్ గ్రామ పంచాయతీ వద్ద దరఖాస్తులను తాసీల్దార్ ఘన్సీరామ్ స్వీకరించనున్నట్లు తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండలంలోని కాటవరం గ్రామ పంచాయతీ వద్ద ఉదయం 8గంటలకు, తిమ్మాయిపల్లి గ్రామ పంచాయతీ వద్ద మధ్యహ్నం 2గంటల నుంచి ఎంపీడీవో మంజుల ప్రజల నుంచి ఆరు గ్యారెంటీలకు దరఖాస్తులను స్వకరించనున్నట్లు తెలిపారు.

అధికారుల సమావేశం

భూత్పూర్, డిసెంబర్ 27 : ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేధికారి సాయిబాబ తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. 28న పోతులమడుగు, భట్టుపల్లి, అన్నాసాగర్, వెల్కిచర్ల, 29న తాటికొండ, కొత్తమొల్గర, రావులపల్లి, కప్పెట, 30న మద్దిగట్ల, శేరిపల్లి(హెచ్), పాతమొల్గర, హస్నాపూర్, జనవరి 2వ తేదీన లబండికుంట, కరివెన, పెద్దతండా, చౌలతండా, 3న తాటిపర్తి, కొత్తూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి 6గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ఎంపీవో విజయకుమార్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారి జాన్ సుధాకర్

పకడ్బందీగా నిర్వహించాలి..

నవాబ్‌పేట, డిసెంబర్ 27 : ప్రజాపాలన గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని తాసీల్దార్ మల్లికార్జునరావు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ప్రజాపాలన గ్రామసభల నిర్వహణపై అధికారులకు, ప్రజాప్రతినిధులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 5టీంలను ఏర్పాటు చేసి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీపీ అనంతయ్య, ఎంపీడీవో శ్రీలత, ఎంపీవో భద్రునాయక్, ఏవో కృష్ణకిశోర్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఐదు అంశాలపై దరఖాస్తుల స్వీకరణ

మక్తల్ టౌన్, డిసెంబర్ 27: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీలలో ఐదు అంశాలకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు స్వీకరించాలని మక్తల్ మండల స్పెషల్ ఆఫీసర్ జాన్ సుధాకర్ చెప్పారు. బుధవారం మధ్యాహ్నం మక్తల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

విజయవంతం చేయాలి

హన్వాడ డిసెంబర్ 27: నేటి నుంచి జనవరి 6వ తేదీ వరకు మండలంలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ధనుంజయగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

దరఖాస్తుల స్వీకరణ

మరికల్, డిసెంబర్ 27: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తులను గురువారం నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయాన మాట్లాడుతూ ఈనెల 28న మరికల్, కన్మనూర్ గ్రామాల్లో, 29న కన్మనూర్, మద్వార్, పెద్దచింతకుంట, తీలేరు, 30న తీలేరు, జిన్నారం, ఎలిగండ్ల, పుసల్‌పాడ్, రాకొండ, వచ్చేనెల 2న బుడ్డెగానితండా, అప్పంపల్లి, ఏక్లాస్‌పూర్, పల్లెగడ్డ, పస్పుల, వెంకటపూర్, ఇబ్రహీంపట్నంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రజాపాలన కార్యక్రమానికి ఏర్పాట్లు

ఊట్కూర్, డిసెంబర్ 27: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమంపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఈనెల 28 నుంచి జనవరి 6వరకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఐదు గ్యారెంటీలకు సంబంధించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకం కోసం దరఖాస్తు చేసుకునేందుకు అన్నిగ్రామాల్లో దండోరా వేయించాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులను కోరారు. కార్యక్రమం అమలుపట్ల ఎంపీడీవో రమేశ్‌కుమార్ అవగాహన కల్పించారు.

దరఖాస్తుల స్వీకరణకు అధికారుల నియామకం..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), డిసంబర్ 27 : చిన్నచింతకుంట మండలంలోని చిన్నవడ్డెమాన్, ఉంద్యాల గ్రామాల్లో తాసీల్దార్ కృష్ణయ్య, చింతకుంట, ఏదులాపూర్ గ్రామాల్లో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, కౌకుంట్ల మండలంలో కౌకుంట్ల, అప్పంపల్లి గ్రామాల్లో తాసీల్దార్ ఎల్లయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

అధికారులు హాజరుకావాలి..

నారాయణపేట రూరల్, డిసెంబర్ 27: పేట మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటయ్య తెలిపారు. నేడు కొల్లంపల్లి, కోటకొండ, వందర్‌గుట్టతండా, మీదితండా, 29న జాజాపూర్, తిర్మలాపూర్, కోటకొండ, లింగంపల్లి, పిల్లిగుండ్లతండా, 30న బొమ్మన్‌పాడ్, పేరపళ్ల, సింగారం, బోయిన్‌పల్లితండా, లక్ష్మీపూర్, జనవరి 2న శేర్నపల్లి, అప్పిరెడ్డిపల్లి, అభంగాపూర్, చిన్నజట్రం, మేకహనుమాన్‌తండా, ఊటకుంటతండా, 3న ఏక్లాస్‌పూర్, అమ్మిరెడ్డిపల్లి, భైరంకొండ, శాసన్‌పల్లి, అంత్వార్, అప్పక్‌పల్లి, 4న జిలాల్‌పూర్, బోయిన్‌పల్లి గ్రామాల్లో సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ సభల్లో ఎంపీడీవో, తాసీల్దార్, ఎంపీవో, డీటీ, ఏవో అధికారులు హాజరుకానున్నారు.

భూత్పూర్‌లో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి సాయిబాబ

దరఖాస్తు చేసుకోవాలి..

మరికల్, డిసెంబర్ 27: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన దరఖాస్తులను గురువారం నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయాన మాట్లాడుతూ ఈనెల 28న మరికల్, కన్మనూర్ గ్రామాల్లో, 29న కన్మనూర్, మద్వార్, పెద్దచింతకుంట, తీలేరు, 30న తీలేరు, జిన్నారం, ఎలిగండ్ల, పుసల్‌పాడ్, రాకొండ, వచ్చేనెల 2న బుడ్డెగానితండా, అప్పంపల్లి, ఏక్లాస్‌పూర్, పల్లెగడ్డ, పస్పుల, వెంకటపూర్, ఇబ్రహీంపట్నంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

గండీడ్‌లో..

గండీడ్, డిసెంబర్ 27: నేటి నుంచి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని ఎంపీడీవో రూపేందర్‌రెడ్డి తెలిపారు. 28వ తేదీన జంగంరెడ్డి, గండీడ్, గోవిందు పల్లి, జానంపల్లి, 29న కొంరెడ్డిపల్లి ఆశిరెడ్డిపల్లి, వెన్నాచేడ్, 30న అంచన్‌పల్లి, చెన్నాయిపల్లితండా, రంగారెడ్డిపల్లి, కప్లపూర్, జనవరి 2న సల్కర్‌పేట్, రెడ్డిపల్లి, జిన్నారం, జిన్నారం తండ, 3న మన్సుర్‌పల్లి, మన్సుర్‌పల్లితాండా, జక్లపల్లి, లింగాయిపల్లి, 4న పెద్ద వార్వల్, సాలార్‌నగర్, పగిడ్యాల్, 5న బల్సుర్‌గొండ, 6న కొండపూర్, పంచలింగాలతండా, చిన్నవార్వల్, రుసుంపల్లిలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు.

మహ్మదాబాద్ మండలంలో...

మహ్మదాబాద్, డిసెంబర్ 27: 28న మొకర్లబాద్, మంగంపేట్, కంచన్‌పల్లి, సంగాయిపల్లి 29న చౌదర్‌పల్లి, కొలిమితండా, ధర్మాపూర్, 30న పెద్దతండా, గువ్వనికుంటతండా, ముందలితండా, 2న గాదిర్యాల్, ఆముదాల గడ్డతండా, వెంకట్‌రెడ్డిపల్లి, అన్నారెడ్డిపల్లి తండా, 3న నంచర్ల, మహ్మదాబాద్, 4న ఎల్కిచెరువుతండా, చిన్నాయిపల్లి, 5న దేశాయిపల్లి, మంగంపేట్‌తండా, 6న జూలపల్లి, శేక్‌పల్లిలో దరఖాస్తుల స్వీకరణ ఉంటుదని ఎంపీడీవో రూపేందర్ రెడ్డి తెలిపారు.

నిర్లక్ష్యం చేయొద్దు..

జడ్చర్ల టౌన్, డిసెంబర్ 27 : మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మహమూద్‌షేక్ తెలిపారు. గురువారం ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు కావేరమ్మపేట మున్సిపల్ కార్యాలయ సమీపంలోని ఫంక్షన్‌హాల్‌లో 1,2 వార్డులకు సంబంధించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు బాదేపల్లి సాయిమందిర్ సమీపంలో 4,5 వార్డులకు సంబంధించి ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈనెల 29న ఉదయం 6,7 వార్డులు, మధ్యాహ్నం 8,9 వార్డులు, ఈనెల 30న ఉదయం 10, 11 వార్డులు, మధ్యాహ్నం 13,14 వార్డులు, జనవరి 2న ఉదయం 15,16 వార్డులు, మధ్యాహ్నం 17,18 వార్డులు, జనవరి 3న ఉదయం 19, 20 వార్డులు, మధ్యాహ్నం 21, 22 వార్డులు, జనవరి 4న ఉదయం 23, 24 వార్డులు, మధ్యాహ్నం 25,26 వార్డులు, జనవరి 5న 27, 3 వార్డులు, జనవరి 6న 12వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే మండలంలో గురువారం మాచారంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. వివిధ గ్రామాల్లోనూ దరఖాస్తులు స్వీకరించనున్నారు.

పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో రవీందర్

పాలమూరు, డిసెంబర్ 27: ఉపాధ్యాయుల్లో మేధోమధనం జరిగి బోధనలో నూతన వ్యూహాలకు పదును పెట్టి విద్యార్థుల పాఠ్యాంశాలపై సమగ్రపట్టు సాధించేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు పరచాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్వీఎం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సబ్జెక్ట్ ఫోరం ఉపాధ్యాయుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని వార్షిక పరీక్షల్లో వచ్చే ప్రశ్నాపత్రాలపై సమగ్ర అవగాహన కల్పించాలన్నారు. అలాగే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా వారాంతపు పరీక్షలు నిర్వహించాలని, తద్వారా విద్యార్థులకు సామర్థ్యాన్ని పరీక్షిస్తూ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠ్యాంశాలపై ప్రత్యే క క్విజ్ పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించాలన్నారు.

కస్తుర్బా గాంధీ విద్యాలయాల్లో నాణ్యమైన భోజనం అందించాలి..

జిల్లాలోని అన్ని కేజీబీవీల అధికారుల తో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నికార్యక్రమాలపై జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్మీడియట్, ఎంసెట్ పరీక్షల్లో కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సా ధించేలా ప్ర ణాళికలు రూపొందించాలని తెలిపారు. నాణ్యమైన భోజనం అందేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.

ఘనంగా కడపరాయ స్వామి రథోత్సవం

ధన్వాడ, డిసెంబర్ 27: మండలంలోని గున్ముక్లలో వెలిసిన కడపరాయ స్వామి రథోత్సవాన్ని బుధవారం ఉదయం కనులపండువగా నిర్వహించారు. భక్తుల గోవిందనామ స్మరణతో గున్ముక్ల గ్రామం మార్మోగింది. స్వామి ఉత్సవ విగ్రహాలను రథోత్సవంపై ఉంచి గుట్ట పైనుంచి గుట్ట కిందివరకు రథోత్సవం నిర్వహించారు. ముడు రోజుల పాటు జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సందర్భంగా భక్తులు దాసంగాలు పెట్టి స్వామివారి మొక్కు చెల్లించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్రయ్య, ఎంపీటీసీ సుధీర్‌కుమార్‌రావు, మాజీ సర్పంచ్ బాలయ్యగౌడ్, మణెమ్మ, స్థానిక నాయకులు బాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాసులు, వెంకట్‌నర్సిములు, కృష్ణ మోహన్, శేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, నాగరాజుగౌడ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే మరికల్‌లోని ఆంజనేయ స్వామి ఆలయంలో, మండలంలోని జిన్నారంలో బుధవారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో రథోత్సవాన్ని అలంకరించారు. కార్యక్రమంలో భజన మండలి సభ్యులు, ఆలయకర్తలు పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

అనుమానాస్పదంగా మహిళ మృతి

జడ్చర్లటౌన్, డిసెంబర్27 : మండలంలోని తుప్పుడగడ్డ తండాకు చెందిన మంజుల(26) అనుమానస్పదంగా మృతి చెందింది. న్యాయం చేయాలని కోరుతూ మృతురాలి బంధువులు బుధవారం జడ్చర్ల పోలీసుస్టేషన్ వద్ద రాస్తారోకో చేశారు. పోలీసులు, మృతురాలి బంధువుల కథనం ప్రకారం.. తలకొండపల్లి మండలంలోని నల్లరాళ్లతండాకు చెందిన మంజులకు జడ్చర్ల మండలం తుప్పుడగడ్డతండాకు చెందిన రమేశ్‌తో 2018 సంవత్సరంలో వివాహమైంది. వీరికి ఇద్దరు కుమారులు. మంగళవారం రాత్రి తుప్పుడగడ్డతండాలో తన ఇంట్లోనే మంజుల పురుగుల మందు తాగిందని మృతురాలి అత్తింటివారు ఆమెను చికిత్స కోసం జిల్లా సర్కారు దవాఖానాకు తరలించగా, మార్గమధ్యలోనే మృతిచెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మృతురాలి బంధువులు దవాఖాన వద్దకు చేరుకున్నారు. మృతురాలి ఒంటిపై గాయాలు ఉండటాన్ని గుర్తించి అనుమానాలు వ్యక్తం చేశారు. అత్తింటివారే ఆమెను కొట్టి చంపినట్లు ఆరోపిస్తూ మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జడ్చర్ల పోలీస్‌స్టేషన్ ఎదుట రహదారిపై రాస్తారోకో చేశారు. దాదాపు గంటపాటు రాస్తారోకోతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. జడ్చర్ల సీఐ రమేశ్‌బాబు అక్కడికి చేరుకొని మృతురాలి బంధువులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేయించారు. కుటుంబస భ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

బలభీమరాయుడి రథోత్సవం

మహ్మదాబాద్, డిసెంబర్ 27: మండలంలోని చౌదర్‌పల్లిలో మూడు రోజులుగా బలభీమరాయుడి ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున స్వామి వారి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల భక్తులు మొక్కులు చెల్లించారు. జాతర సందర్భంగా ఇక్కడికి చుట్టుపక్కల మండలాల భక్తులతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి అనేక మంది భక్తులు వస్తున్నారు. సాయంత్రం భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, అనంతరం ఆయా గ్రామాల భజన భక్తులచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సుంకిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, ముకుందం, ఆలయ కమిటీ నిర్వాహకులు, యువకులు గ్రామస్తులు, ఆయా గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS
★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE
★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

క్రైం ఖబర్

యువకుడి ఆత్మహత్య

ధన్వాడ, డిసెంబర్ 27: మండల కేంద్రంలోని ఓ వైన్‌షాపులో పని చేస్తున్న యువకుడు బుధవారం మృతిచెందాడు. భూత్పూర్ మండలంలోని పాతమొల్గర గ్రామానికి చెందిన ప్రవీణ్ (25) ధన్వాడలోని తిరుమల వైన్స్‌లో పనిచేస్తున్నాడు. అక్కడే అద్దె ఇంట్లో ఉంటున్నాడు. కాగా బుధవారం ఉదయం ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీన్ని గమనించిన షాపు యజమాని ప్రవీణ్‌ను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందాడు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు. ఈ విషయమై తమకు సమాచారం రాలేదని ధన్వాడ పోలీసులు తెలిపారు.

ఆటో బోల్తాపడి ఒకరి మృతి

దేవరకద్ర, డిసెంబర్ 27 : ఆటో బోల్తాపడి ఒకరు మృతిచెందిన ఘటన మండలంలోని డోకూర్ స్టేజీ వద్ద చోటుచేసుకున్నట్లు ఎస్సై వెంకటేశ్ బుధవారం తెలిపారు. భూత్పూర్ మండలం వెల్కిచర్లకు చెందిన భార్యభర్తలు ముష్టి చెన్నప్ప, చెన్నమ్మతోపాటు మరికొంత మంది ప్రయాణికులు కౌకుంట్ల మండల కేంద్రానికి వెళ్తున్నారు. దేవరకద్ర మండలంలోని డోకూర్ గ్రామ స్టేజీ వద్ద కస్తూర్బాగాంధీ పాఠశాల సమీపంలో మూలమలుపు వద్దకు రాగానే ప్రమాదవశాత్తు ఆటో బోల్తాపడడంతో చెన్నప్ప(55) ఆటోలో నుంచి కిందపడి అక్కడికక్కడే మృతిచెందాడు. అలాగే ఆటోలో ఉన్న చెన్నమ్మ, కౌకుంట్లకు చెందిన సంజీవరెడ్డితోపాటు మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వీరిని చికిత్స కోసం జిల్లా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తప్పిన పెను ప్రమాదం

దేవరకద్ర, డిసెంబర్ 27 : మండలంలోని డోకూర్ రైల్వే గేట్ వద్ద బైక్‌ను రైలు ఢీకొట్టిన ఘటనలో పెను ప్రమాదం తప్పింది. స్థానికుల కథనం ప్రకారం.. మండలవలోని డోకూర్ రైల్వే గేట్‌ను మూసి వేసి రైల్వే అధికారులు అండర్‌పాస్ పనులు చేస్తున్నారు. దీంతో డోకూర్ నుంచి దేవరకద్ర వైపు రైలు వస్తుండగా అధికారులు గేట్‌ను మూసివేశారు. కాగా, ఓ వ్యక్తి రైల్వే గేట్ కింది నుంచి బైక్‌ను వంపుకొని పట్టాలు దాటుతుండగా వేగంగా రైలు రావడంతో బైక్‌పై పట్టాలపై వదిలిపెట్టి దూరంగా పరుగెత్తాడు. పట్టాలపై ఉన్న బైక్‌ను రైలు కొంతదూరం ఈడ్చుకెళ్లగా అధికారులు నిలిపి బైక్‌ను పక్కకు తొలగించారు.

భూతగాదాలో దాడి : కేసు నమోదు

దేవరకద్ర, డిసెంబర్ 27 : మండలంలోని డోకూర్‌లో భూ తగాదాలతో సురెందర్‌రెడ్డి, ఆశన్నపై ఇదే గ్రామానికి చెందిన భీంరెడ్డి, రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు దాడి చేశారు. సురెందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బైక్ చోరీ: కేసు నమోదు

మహ్మదాబాద్, డిసెంబర్ 27: ఇంటిముందు నిలిపిన బైక్‌ను అపహరించిన ఘటన మండల పరిధిలోని దుశాయిపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై సురేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. దేశాయిపల్లికి చెందిన నాగరాజు ఈనెల 25న తన పల్సర్‌బైక్‌ను అదే గ్రామానికి చెందిన గాజుల కేశవులు ఇంటివద్ద నిలిపి, స్నేహితులతో కలిసి మాట్లాడుకుంటూ కాస్త దూరం వెళ్లారు. తిరిగి వచ్చాక బైక్ కనిపించలేదు. దీంతో చుట్టుపక్కల ఎంత వెతికినా కనిపించకపోవడంతో బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

మూసాపేట(అడ్డాకుల), డిసెంబర్ 27 : వనపర్తి నియోజకవర్గంలోని 10 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి బుధవారం అడ్డాకుల తాసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. అడ్డాకుల మండలంలోని పెద్దమునగాల్‌చేడ్‌కు చెందిన నలుగురికి, కన్మనూరుకు చెందిన ముగ్గురికి, బలీదుపల్లికి చెందిన ఒకరికి, మూసాపేట మండలంలోని మహ్మద్‌హుస్సేన్‌పల్లి గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు ఎమ్మెల్యే అడ్డాకుల తాసీల్దార్ కార్యాలయంలో చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ ఘాన్సీరామ్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి అభరణాల ఊరేగింపు

ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

జడ్చర్ల టౌన్, డిసెంబర్ 27 : మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి అయ్యప్పస్వామి వారి అభరణాల ఊరేగింపు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. బుధవారం స్థానిక పద్మావతికాలనీలోని దాచేపల్లి చంద్రయ్య గురుస్వామి స్వగృహం నుంచి స్వామి వారి అభరణాలను ఊరేగింపుగా అయ్యప్పస్వామి ఆలయానికి తీసుకెళ్లారు. అయ్యప్ప భక్తులు అయ్యప్పనామస్మరణలతో పట్టణ రహదారుల మీదుగా